**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేది : 01.05.2024** **సమయం : 1810 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాఫింగ్ వీడియో కేసుకు సంబంధించి ఢిల్లీ పోలీసులు జారీ చేసిన నోటీసులకు స్పందించడానికి నాలుగు వారాలు గడువు ఇవ్వవలసిందిగా కాంగ్రెస్ పార్టీ కోరింది.
2. లోక్ సభ ఎన్నికల్లో 400 సీట్లు వస్తే భారతీయ జనతా పార్టీ రిజర్వేషన్లు రద్దు చేస్తుందని, రాజ్యాంగాన్ని సవరిస్తుందని TPCC అధ్యక్షుడు - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఆరోపించారు.
3. బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని, రిజర్వేషన్లు రద్దు చేస్తుందని అంటూ కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ ఆరోపించారు.
4. రాష్ట్రంలో వచ్చే 24 గంటల్లో 18 జిల్లాల్లో వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. పెద్ద వాళ్ళు, చిన్న పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచించారు.

CM

కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నట్లుగా వైరల్ చేసిన మాఫింగ్ వీడియో కేసుకు సంబంధించి టి.పి.సి.సి అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఢిల్లీ పోలీసులు జారీ చేసిన నోటీసులకు స్పందించడానికి నాలుగు వారాలు గడువు ఇవ్వవలసిందిగా కాంగ్రెస్ పార్టీ కోరింది. కొత్త ఢిల్లీలోని ద్వారకాలో వున్న ఢిల్లీ పోలీస్ డిప్యూటి కమిషనర్ కు రాసిన లేఖలో తెలంగాణ, తదితర రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రముఖ ప్రచార కర్తగా వున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కేసుకు స్పందించడానికి నాలుగు వారాలు గడువు ఇవ్వవలసిందిగా కోరినట్టుగా కాంగ్రెస్ ప్రతినిధి రామచంద్రారెడ్డి  చెప్పారు. ఈ కేసులో రేవంత్ రెడ్డికి పి.సి.సి అధ్యక్షుడు హోదాలోనే నోటీసు జారీ అయిందని, వ్యక్తిగతంగా గానీ, ముఖ్యమంత్రిగా గానీ నోటీసులు అందుకోలేదని చెప్పారు. ఈ కేసు దర్యాప్తులో పాల్గొనాలని ముఖ్యమంత్రితో పాటు టి.పి.సిసి లోని నలుగురు సభ్యులు శివకుమార్ అంబాల, అస్మా తస్లీమ్, సతీష్ మన్నె, నవీన్ పేటం లకు కూడా ఈ నోటీసులు అందాయి.

SHANKAR

సిఎమ్ రేవంత్ రెడ్డి

బీజేపీ రిజర్వేషన్లు రద్దు చేయడానికి కుట్ర చేస్తోందని నాలుగు వందల సీట్లు  వస్తే రాజ్యాంగాన్ని సవరించాలని చూస్తోందని బీజేపీ ప్రభుత్వం తిరిగి అధికారం లోకి వస్తే ఎస్సీ,ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు రద్దు అవుతాయని TPCC అధ్యక్షుడు - ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. జగిత్యాలలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జనజాతర బహిరంగసభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ జగిత్యాల  జిల్లా చైతన్యవంతమైనదనీ, ఎంతో మంది గల్ఫ్ కార్మికులు - సింగరేణి కార్మికులు  ఈ జిల్లా నుంచి ప్రత్యేక తెలంగాణ కోసం పోరాటాలు చేశారని

కొనియాడారు. రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాల లో ఏ ఒక్కటి కూడా నరేంద్రమోదీ ప్రభుత్వం గత పదేళ్ళల్లో అమలు చేయలేదని, నిజామాబాద్ కు పసుపు బోర్డ్ ఇస్తానని చెప్పి ఇవ్వలేదన్నారు. NDA ప్రభుత్వం... పసుపు, మొక్కజొన్న వంటి పంటలకు గిట్టుబాటు ధర కూడా కల్పించలేదని రేవంత్ రెడ్డి విమర్శించారు.

పిటిసి జగిత్యాల

LAXMAN

భారతీయ జనతాపార్టీ మళ్లీ అధికారంలోకి వస్తే రాజ్యాంగాన్ని మారుస్తుందని, బలహీన వర్గాల రిజర్వేషన్లు రద్దు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తోందని అంటూ ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ ఆరోపించారు. హైదరాబాద్ లో ఈరోజు ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... బిజెపి పార్టీ ఇటువంటి చర్యకు దిగదనీ, ప్రధానమంత్రి నరేంద్రమోది, కేంద్ర మంత్రి అమిత్ షాలు స్పష్టం చేస్తున్నా కూడా కాంగ్రెస్ పార్టీ దుష్ ప్రచారం కొనసాగిస్తోందని ఆయన విమర్శించారు. రిజర్వేషన్లకు సంబంధించి కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్దేశపూర్వకంగా అబద్దాలు చెబుతున్నారని, ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని డాక్టర్ లక్ష్మణ్ విమర్శించారు.

PTC/HYD

మురుగన్

ఈ సార్వత్రిక ఎన్నికలు చాలా కీలకమని, నరేంద్రమోది నాయకత్వంలో అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తాయని సీనియర్ బిజెపి నేత, కేంద్ర మంత్రి ఎల్.మురుగన్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోఎంపీ పోతుగంటి రాములు నివాసంలో ముగురన్ విలేకరుల సమావేశంలో

మాట్లాడారు. గత పదేళ్లలో దేశం ఏ విధంగా అభివృద్ధి చెందిందో చూశారని అన్నారు. దేశంలో సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో ముందుకు సాగేలా బీజేపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు.

పిటిసి నాగర్ కర్నూల్

CEO REVISED

రాష్ట్రంలో వివిధ లోక్ సభ నియోజకవర్గాల్లో ఎల్లుండి నుంచి ఇంటి వద్ద ఓటింగ్ ప్రారంభమై, నాలుగు రోజులపాటు కొనసాగుతుందని ఎన్నికల ముఖ్య అధికారి వికాస్ రాజ్ చెప్పారు. 24 వేల మంది ఓటర్లకు ఇంటి వద్ద ఓటింగ్ కు ఆమోదం లభించిందని, ఇందుకు సంబంధించి 885 రూట్లను గుర్తించినట్టు చెప్పారు. కొన్ని జిల్లాల్లో అదనపు బలగాలను మోహరించనున్నట్లు, ఈమేరకు భారత ఎన్నికల సంఘానికి విజ్ఞప్తి చేసినట్టు చెబుతూ వికాస్ రాజ్....

(సౌండ్ బైట్)

ఇప్పటివరకు 160 పటాలాలను రాష్ట్రానికి కేటాయించారని, ఇప్పటికే కొన్ని జిల్లాలకు 100 పటాలాలు చేరుకున్నాయని చెప్పారు. పోలింగ్ విధుల్లో 2 లక్షల 30 వేల మంది సిబ్బందిని మోహరించినట్టు తెలిపారు. రాష్ట్రంలో వడగాల్పుల నేపథ్యంలో పోలింగ్ రోజున తగిన చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించినట్టు వికాస్ రాజ్ తెలిపారు.

MSS/MSL

DGP

రాష్ట్రంలో మత శక్తులపై ముఖ్యంగా హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గంలో ప్రత్యేక దృష్టి పెట్టినట్టు పోలీస్ డైరెక్టర్ జనరల్ రవి గుప్తా చెప్పారు. ఈ నెల 13వ తేదీన రాష్ట్రంలో సార్వత్రిక

ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ఆకాశవాణితో ప్రత్యేకంగా మాట్లాడుతూ... 17 లోక్ సభ నియోజకవర్గాల్లో 160 పటాల కేంద్ర బలగాలను మోహరించామని రవిగుప్తా చెబుతూ...

(సౌండ్ బైట్ రవిగుప్తా)

వామపక్ష ప్రభావిత ప్రాంతాలలో క్షేత్ర స్థాయి వాస్తవాలను పరిగణనలోకి తీసుకొని, కార్యాచరణను రూపొందించామన్నారు.

MSL

ETALA

ప్రధానమంత్రి నరేంద్రమోది  మళ్లీ అధికారంలోకి వస్తే మల్కాజ్ గిరి లోక్ సభ నియోజకవర్గం ప్రజల సమస్యలను వ్యక్తిగత బాధ్యతగా తీసుకుంటారని ఆ  నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ వాగ్దానం చేశారు. రైతుల రుణాలను మాఫీ వాగ్దానాన్ని కాంగ్రెస్ పార్టీ విస్మరించిందని ఆయన ఆరోపించారు. పెరుగుతున్న అప్పుల వల్ల సంక్షేమ కార్యక్రమాలకు నిధుల కొరత ఉందని తరచు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం పట్ల ఈటెల రాజేందర్ విస్మయం వ్యక్తం చేశారు.

PTC / MM

DG-AKASHWANI

ఆకాశవాణి వార్తా విభాగం డైరెక్టర్ జనరల్ గా సీనియర్ ఐ.ఐ.ఎస్ అధికారిణి మౌషిమి చక్రవర్తి బాధ్యతలు స్వీకరించారు. 1991 బ్యాచ్ ఐ.ఐ.ఎస్ అధికారిణి అయిన చ్రకవర్తి, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖలోని వివిధ మీడియా సంస్థల్లో విస్తృత అనుభవం గడించారు. 30 ఏళ్ల తన ఉద్యోగ జీవితంలో జాతీయ మానవ హక్కుల కమిషన్ లోనూ బాధ్యతలు నిర్వర్తించారు.

కేబినెట్ మంత్రి పి.ఎస్ గా పని చేశారు. ప్రిన్సిపల్ డిజి వసుధా గుప్తా నిన్న పదవి విరమణ చేయడంతో, మౌషిమి చక్రవర్తి ఆకాశవాణి వార్తావిభాగం డిజిగా బాధ్యతలు చేపట్టారు.

NSD

MAY DAY

ఈరోజు అంతర్జాతీయ కార్మిక దినోత్సవం – మేడే ను ప్రపంచ వ్యాప్తంగా జరుపుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక, సామాజిక హక్కులు సాధించడంలో కార్మికులు చేసిన త్యాగాలకు నివాళిగా ఈ దినోత్సవం జరుపుకుంటారు.  ఈ సందర్భంగా కవాతులు, వేడుకలతో పాటు, పలు కార్యక్రమాలు నిర్వహించారు. మేడే సందర్భంగా తెలంగాణాలో పలు కార్యక్రమాలు, సమావేశాలు, ర్యాలీలు జరిగాయి.

NSD

HEATWAVE

రాష్ట్రంలో వచ్చే 24 గంటల్లో 18 జిల్లాల్లో వడగాల్పులు వీస్తాయని వాతావరణ శాఖ తెలియజేసింది. పెద్దవాళ్లు, పిల్లలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచించారు. కాగా, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాల్ పల్లి, ములుగు, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, కామారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట్, జోగులాంబ గద్వాల్ జిల్లాలో వడగాల్పులు వీస్తాయని వాతావరణ అధికారులు తెలిపారు.

PN

GST- COLLECTION

స్థూల వస్తు సేవల పన్ను – జిఎస్.టి. ఈ సంవత్సరం ఏప్రిల్ మాసానికి అత్యధికంగా 2 లక్షల 10 వేల కోట్ల రూపాయలు వసూలు అయింది. దేశీయ లావాదేవీలు, దిగుమతుల పెరుగుదల కారణంగా ప్రతి సంవత్సరం 12.4 శాతం వృద్ధి నమోదవుతోందని కూడా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది. రిఫండ్లు లెక్కించాక ఏప్రిల్ మాసానికి నికర జి.ఎస్.టి ఆదాయం లక్షా 92 వేల కోట్ల రూపాయలుగా ఉంది. దీంతో గత సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే, 17 శాతం పైగా వృద్ధి నమోదైంది.

NSD

హనుమకొండ

జయ శంకర్ భూపాలపల్లి జిల్లాలో 33,94 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగవుతుందని, ఆయిల్ ఫామ్ మొక్కల పరిరక్షణకు వేసవి కాలంలో రైతులు నీటి యాజమాన్యం పద్ధతులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు తెలిపారు. టేకుమట్ల మండలం గిద్దె ముత్తారం గ్రామంలో ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించి వేసవిలో తోటల సంరక్షణకు చేపట్టాల్సిన చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు.

పిటిసి హనుమకొండ



**CEO:** Telangana Chief Electoral Officer (CEO) Vikas Raj announced that a total of 525 candidates will contest the upcoming Lok Sabha elections slated for May 13. Addressing media today, Vikas Raj said Secunderabad Parliament Constituency sees the highest number of contenders with 45 candidates, while Adilabad lowest with 12 candidates. He said three Electronic Voting Machines (EVMs) will be deployed at three locations, and nine EVMs at nine other locations.

Vikas Raj informed that Home Voting process will commence from day after tomorrow and distribution of voter ships has commenced. Vikas Raj said approximately 155 companies of Central forces are to be put on duty for the elections. Nearly 2.94 lakh persons are being drafted for election duty. The State will have a total of 35,809 polling stations, with 15,000 service voters registered in the State, he added. MSL 12

**HEATWAVE:** Heatwave conditions are likely to prevail at isolated pockets in 18 districts of State during the next 24 hours. Heatwave conditions will prevail in Nirmal, Nizamabad, Jagtial, Rajanna Sircilla, Karimnagar, Peddapalli, Jayashankar Bhupalpally, Mulugu, Khammam, Nalgonda, Suryapet, Mahabubabad, Kamareddy, Mahabubnagar, Nagarkurnool, Wanaparthy, Narayanpet and Jogulamba Gadwal districts. Meteorological Centre said in its daily weather report today, said that the same situation is likely to prevail in the above and some other districts of the State till 5th of this month. Telangana State Development Planning Society (TSDPS) report said heatwave conditions prevailed at isolated pockets in Nalgonda and Mulugu districts of Telangana during the last 24 hours. The report added that the highest maximum temperature of 44.4 degree celsius was recorded at Ramagundam yesterday. PN 12

**ETALA:** BJP's Malkajgiri parliamentary candidate, Etala Rajender vowed to champion the concerns of people of Malkajgiri Constituency directly to Prime Minister Modi if elected, alleging that the Congress party had reneged on its promises to alleviate farmers' debts. He criticized Chief Minister Revanth Reddy has frequently express dismay over lack of funds for welfare initiatives, relying solely on accumulating debts. He addressed a gathering of district farmers union leaders organized by Kishan Morca in Hasmatpet in Medchal Malkajgiri district today. During a roadshow in Kukatpally, Rajender urged the public to support the BJP. PTC/MM 9

**DG – AKASHWANI:** Senior Indian Information Service officer, Maushumi Chakravarty assumed the charge of Director General of Akashvani News today. A 1991 batch IIS officer, Chakravarty has a vast experience of working in several media organisations of the I&B Ministry, including Press Information Bureau and Central Bureau of Communication. In her career spanning over three decades, she has also worked in the National Human Right Commission and as P.S. to Cabinet Minister Chakravarty assumed charge after superannuation of Ms. Vasudha Gupta as Principal DG yesterday. NSD 8

**GST - COLLECTION:** Gross Goods and Services Tax (GST) revenue collections for April this year has recorded highest ever collection of two lakh ten thousand crore rupees. Union Finance Ministry said this represents a significant 12.4 per cent year-on-year growth, driven by a strong increase in domestic transactions and imports. The Ministry said, after accounting for refunds, the net GST revenue for April 2024 stands at one lakh 92 thousand crore rupees, reflecting an impressive over 17 per cent growth compared to the same period last year. NSD7

**MAY DAY:** The International Labour Day is being observed today to honour the contribution of workers across the world. It is also known as May Day. The day aims at paying tribute to workers' sacrifices in achieving economic and social rights all over the world. It is celebrated with many festivities, including parades and parties. In Telangana, several programmes, meetings and rallies were organised across the State. NSD 6

**SMART:** Supersonic Missile-Assisted Release of Torpedo (SMART) system was successfully flight-tested in early hours of today from Dr APJ Abdul Kalam Island off the coast of Odisha. SMART is a next-generation missile-based light-weight torpedo delivery system, designed and developed by the Defence Research and Development Organisation (DRDO) to enhance anti-submarine warfare capability of Indian Navy far beyond conventional range of lightweight torpedo. This

canister-based missile system consists of several advanced sub-systems. The missile was launched from the ground mobile launcher. Raksha Mantri Rajnath Singh complimented DRDO and industry partners on the successful flight-test. PIB9



**VICE CHIEF:** Vice Admiral Krishna Swaminathan today assumed charge as Vice Chief of the Naval Staff. After assuming charge, he paid homage to brave hearts that made supreme sacrifice in service of the nation at the National War Memorial in New Delhi. The Flag Officer was Commissioned into Indian Navy in July, 1987. Air Marshal Nagesh Kapoor also assumed charge as Air Officer Commanding-in-Chief Training Command. He was commissioned into Fighter stream of Indian Air Force in 1986. A Qualified Flying Instructor and a Fighter Combat Leader, in recognition of his meritorious service, Air Marshal was awarded with Vayu Sena Medal in 2008 and Ati Vishisht Seva Medal in 2022. NSD 9

**CM:** Congress party has asked for four weeks to respond to the notice issued by the Delhi Police to Chief Minister and Pradesh Congress Committee (TPCC) president Revanth Reddy in connection with the alleged 'doctored' video of Union Home Minister Amit Shah. Congress Legal Advisor and spokesperson Ramachandra Reddy said a letter has been addressed to Deputy Commissioner of Police, Dwaraka in New Delhi seeking four weeks for Chief Minister Revanth Reddy to respond as he is the star campaigner for the party in Telangana and also in other states. He said the notice was issued to Revanth Reddy in the capacity of the president of the Pradesh Congress Committee (TPCC) for the alleged doctored videos and not in an individual capacity or as the Chief Minister. Besides Chief Minister , four Pradesh Congress Committee (TPCC) members, including Shiva Kumar Ambala, Asma Tasleem, Satish Manne and Naveen Pettem, were also

summoned under sections 91 and 160 of the Code of Criminal Procedure (CrPc) to join the investigation today. SHANKAR 14

**LAXMAN:** BJP Rajya Sabha member Laxman today accused Congress party of spreading false propaganda that BJP would change Constitution and scrap reservations of weaker sections. Addressing a press conference in Hyderabad, Laxman said despite Prime Minister Narendra Modi and Union Home Minister Amit Shah clarifying on the issue, the Congress was targeting BJP on the issue. He said AICC leader Rahul Gandhi and Chief Minister Revanth Reddy were intentionally spreading lies about reservations and trying to mislead the people of the nation. PTC/HYD 7



**CEO REVISED:** Home voting will begin from 3rd of this month and continue for four days in various Lok Sabha Constituencies in the State. Chief Electoral Officer Vikas Raj informed this to the media in Hyderabad today. He said over 24 thousand voters have been approved home voting and 885 routes also have been identified in this regard. He said some districts have requested for additional forces and the same has been sent to the ECI. **(Sound byte-Viksa Raj)** He said so far 160 companies of central forces have been allocated and over 100 companies have already been reached to various districts. He also said over 2 lakh 35 thousand staff have been deployed on polling duty. He also said the district election authorities have directed to take adequate measures on the polling day in the wake of Heatwave across the state. ------MSL 11

**DGP :** Director General of Police Ravi Gupta today said special watch is being kept on the communal elements particularly in Hyderabad Lok Sabha constituency and measures have been taken to ensure peaceful polling in Telangana on 13th of this month. Speaking to Akashvani News, DGP said 160 companies of central

forces will be deployed across the 17 Lok Sabha constituencies in the State. (Soundbyte-Ravi Gupta) He further said action plan has been prepared after taking into consideration the ground reality in the left wing affected areas and all measures have been taken to ensure peaceful polling. ----MSS/MSL 8

**REVANTH URDU):** Chief Minister Revanth Reddy alleged that BJP party is conspiring to scrap reservations if it gets more than 400 seats in Lok Sabha elections. He also alleged it will change Constitution. Speaking at Jana Jatara Public meeting at Jagtial today, Revanth Reddy criticized that BJP is planting cases against him for questioning the BJP failures. He also criticised Prime Minister Narendra Modi for not implementing assurances enlisted in the State Reorganisation Act. He said the Centre despite assurances to sanction Turmeric Board to Telangana failed to do. He demanded BJP MP Dharmapuri Arvind to list out the development works he has taken up in Nizambad district. PTC/JGT 9

-
-
-



**HEADLINES**

1. Congress party ask four weeks to respond to the notice issued by the Delhi Police to Chief Minister and Pradesh Congress Committee (TPCC) president Revanth Reddy in connection with the alleged ‘doctored’ video of Union Home Minister Amit Shah.
2. Chief Minister Revanth Reddy alleged once again that if BJP party gets 400 seats in Lok Sabha it will scrap reservations and change Constitution.
3. BJP Rajya Sabha member Laxman accuses Congress party of spreading false propaganda that BJP would change Constitution and scrap reservations of weaker sections.

4. Heat wave conditions are likely to prevail at isolated pockets in 18 districts of State during the next 24 hours.

**ORDER**

CM – REVANTH (URDU)(DIRECT TELUGU) – LAXMAN – CEO REVISED – DGP -

**BREAK**

ETALA - DG AKASHWANI – MAY DAY – HEATWAVE – GST COLLECTION – VICE CHIEF – SMART - OTHER ITEMS IF ANY……